క్లుప్తంగా

బకాయిలు రికవరీ చేయండి



మాట్లాడుతున్న ఏపీడీ ప్రభావతి

వెంకటగిరిరూరల్: పొదుపు మహిళలు స్త్రీనిధి నుంచి తీసుకున్న రుణ బకాయిలు రికవరీ త్వరితగతిన చేయాలని ఏపీడీ ప్రభావతి అన్నారు. పట్టణంలోని స్త్రీశక్తి భవనంలో గురువారం వీఓఏలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సంఘాల గ్రేడింగ్‌ను పెంచేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. పొదుపు గ్రూపులకు సంబంధించి రుణాల వివరాలను ఎప్పటి కప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం హేమసాగర్, ఏపీఎం జమునారాణి ఎస్ఎస్ మేనేజర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరానికి విశేష స్పందన



మందులు అందజేస్తున్న ఇందిర

రాపూరు: మండలంలోని బొజ్జనపల్లె సమీపంలోని వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం గిలకపాడులో నిర్వహించిన ఉచిత పశు వైద్యశిబిరానికి విశేష స్పందన లభించిందని ఆ కళాశాల ప్రిన్సిపల్ ఇందిర తెలిపారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో గురువారం నుంచి 25వ తేదీ వరకు ఉచిత పశువైద్యశిబిరాలు నిర్వహించడంతోపాటు, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో పశు వైద్యు లు శ్రీహరి, విశాలి, సుప్రజ, రాజేష్ పాల్గొన్నారు.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ ర్యాలీ రేపు

రాపూరు: ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా మేరా మట్టి మేరా దేశ్‌కు సంబంధించి మండలస్థాయిలో శనివారం ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అప్పాజీ తెలిపారు. ర్యాలీలో మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు పాల్గొని, ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



వెంకటగిరి రూరల్: జగనన్న సురక్ష కిట్ పంపిణీ చేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



తడ: కిట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

వెంకటగిరిరూరల్: ప్రజా ఆరోగ్యంపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి, సుపరిపాలన అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని పారవోలులో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు, ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. శిబిరంలో సుమారు 473 మంది రోగులకు పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. పార్టీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్ సురేష్‌రెడ్డి, ఎంపీడీఓ విజయలక్ష్మి, సీడీపీఓ శంషాద్‌బేగం, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీదేవి, నాయకు లు సదారెడ్డి, టీ గణేష్ రెడ్డి, ఏ గిరియాదవ్, సర్పంచ్ వేణురెడ్డి, మాజీ సర్పంచ్ తిరుమల పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంతోనే పాలన

తడ: రాష్ట్రంలోని ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్న లక్ష్యంతోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. తడ సచివాలయం ఆవరణలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అనంతరం జగనన్న సురక్ష కిట్లను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్‌ని పరిశీలించారు. అంతకుముందు తడకండ్రిగలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఎంపీపీ రఘురెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కే ఆర్ముగం, జేసీఎస్ మండల కన్వీనర్ ఆర్‌కే సుందర్‌రెడ్డి, నాయకులు ఎంవీ కృష్ణారెడ్డి, మునీష్‌రెడ్డి, జయప్రద, శశికుమార్, తదితరులు పాల్గొన్నారు.

చిలమానుచేనులో..

ఓజిలి: మండలంలోని చిలమానుచేనులో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్యుడు మాధవ్, సర్పంచ్‌లు సాయిరాం, హంసవేణి, సుధ, పార్టీ మండల కన్వీనర్ హరనాథ్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ఖాదర్ బాషా, నాయకులు రామమూర్తిరాజు, వెంకటేష్ రాజు, వెంకటరమణ రాజు పాల్గొన్నారు.

సురక్ష నిరుపేదలకు రక్ష

చిట్టమూరు: జగనన్న ఆరోగ్య సురక్ష నిరుపేదలకు రక్షణగా నిలుస్తోందని ఈఓపీఆర్డీ మనోహర్ గౌడ్ అన్నారు. మండలంలోని మల్లాం-2 సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు చందనప్రియ పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే సురక్ష లక్ష్యం

సూళ్లూరుపేట రూరల్: పేదల ఆరోగ్యంగా ఉండడమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని దామానెల్లూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సుమారు 400 మంది సురక్ష శిబిరానికి తరలివచ్చారు. ఎంపీడీఓ ప్రమీలారాణి, వైద్యులు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ఓ వరం

సైదాపురం: జగనన్నఆరోగ్య సురక్ష రోగుల పాలిట వరమని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని వేములచేడు సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ సీ జనార్దన్‌రాజు, వైద్యులు జనార్దన్‌రావు, శ్రీధర్, శ్రావణి, శాంతి, వివేక్, గురవయ్య పాల్గొన్నారు.

విశేష స్పందన

నాయుడుపేట: జగనన్న ఆరోగ్య సురక్షకు నుంచి విశేష స్పందన లభిస్తుందని ఈఓపీఆర్‌డీ భువనేశ్వర శర్మ అన్నారు. మండలంలోని భీమవరం పాఠశాల వద్ద గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఆయుష్మాన్ భారత్, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు, కళ్ల జోళ్లు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున పాల్గొన్నారు.

నెల్లిపూడిలో..

వాకాడు: మండలంలోని నెల్లిపూడి సచివాలయం వద్ద గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 300 మంది పేదలకు పరీక్షలు చేశారు. పీఏసీఎస్ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, ఎంపీడీఓ గోపీనాథ్, వెంకటయ్య పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి ప్రాధాన్యం

గూడూరురూరల్: రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందని గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని సీఎస్ఎం స్కూల్‌లో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట గూడూరు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, వైద్యులు రాజా, తదితరులు పాల్గొన్నారు.



సూళ్లూరుపేటరూరల్: మందులు అందజేస్తున్న ఎంపీపీ అనిల్‌కుమార్‌రెడ్డి



సైదాపురం: వేములచేడులో సురక్ష శిబిరానికి వచ్చిన జనం

జగనన్నే మళ్లీ సీఎం కావాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

కోట: సీఎం జగన్‌మోహన్‌రెడ్డినే మళ్లీ ముఖ్యమంత్రిగా చేసే వరకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు సూచించారు. కోట షాదీమంజిల్‌లో గురువారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంపై కోట, వాకాడు, చిట్టమూరు మండలాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మనమంతా జగనన్న సైన్యం, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసే వరకు విశ్రమించకుండా పనిచేయాలన్నారు. చంద్రబాబు లాంటి అవినీతి పరుడికి అవకాశం ఇవ్వకూడదని, బాబు వస్తే మళ్లీ వ్యవస్థలన్నీ నాశనమవుతాయన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వాకాడు సొసైటీ చైర్మన్ కే భక్తవత్సల్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పీ సంపత్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు ఆర్ రామకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్లు మొబీన్, రాజశేఖర్‌రెడ్డి, చెంచురాఘవరెడ్డి, మధుసూదన్ రెడ్డి, కోటేశ్వరరెడ్డి, సుధారెడ్డి, వీ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనను ప్రజల్లోకి తీసుకుపోదాం

సైదాపురం(వెంకటగిరి): జగనన్న సంక్షేమ పాలనను ప్రజల్లోకి తీసుకునిపోదామని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్‌జీఆర్ భవనంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంపై గురువారం డక్కిలి మండల కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, గృహసారథులు, జేసీఎస్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. నేదురుమల్లి మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు సమగ్రంగా వివరించి వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ జి రాజశేఖర్, పార్టీ మండల కన్వీనర్ జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీ శ్రీనివాసులురెడ్డి, నేతలు పి దశరథరామిరెడ్డి, రవీంద్రారెడ్డి, బి.కృష్ణ, నాగభూషణ్‌రెడ్డి, పెంచలయ్య, భాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.

నేడు పోలిరెడ్డిపాళెంలో ఆరోగ్య సురక్ష

దొరవారిసత్రం: పోలిరెడ్డిపాళెంలో సచివాలయం స్థాయిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం జరగుతుందని ఇన్‌చార్జి ఎంపీడీఓ రఘురావయ్య తెలిపారు. సచివాలయం పరిధిలోని అంద రూ శిబిరంలో వైద్యపరీక్షలు చేయించుకుని, ఉచితంగా మందులు పొందాలని కోరారు. కళ్ల పరీక్ష లు, బీపీ, షుగర్ తదితర పరీక్షలు చేస్తామని చెప్పారు.

పునబాకలో..

పెళ్లకూరు: మండలంలోని పునబాక సచివాలయం ఆవరణలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు గురువారం ఎంపీడీఓ సురేష్‌బాబు తెలిపారు.

మూడు ప్రొక్లెయినర్ల సీజ్

సైదాపురం: అక్రమంగా ఖనిజ సంపదను తీస్తున్న మూడు ప్రొక్లెయినర్లను గురువారం సీజ్ చేసినట్లు ఎస్ఐ చల్లా వాసు తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు.. మండలంలోని రామసాగరం పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఖనిజ సంపద కోసం తవ్వకాలు సాగిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీనిపై స్పందించిన ఎస్ఐ తన సిబ్బందితో కలసి ఆ ప్రాంతంలో దాడులు చేశారు. ఆ సమయంలో అక్రమంగా ఖనిజం తవ్వుతున్న మూడు ప్రొక్లెయినర్ల స్వాధీనం చేసుకుని, కేసులను నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సీఐ బాధ్యతల స్వీకరణ

సూళ్లూరుపేట రూరల్: స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా మధుబాబు గురువారం పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈయన నెల్లూరు ఎస్బీలో విధులు నిర్వహిస్తూ బదిలీపై విచ్చేశారు. సూళ్లూరుపేట ఎస్ఐ బ్రహ్మనాయుడు ఆయన స్వాగతం పలికారు.

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

చిల్లకూరు: మండలంలోని పలు గ్రామాల్లో నెల కొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని ఎంపీడీఓ నిర్మలాదేవి తెలిపారు. మండలంలోని కలవకొండ, పొన్నవోలు గ్రామాల్లో తాగునీటి సమస్యపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పొన్నవోలు దళితవాడలో చివరగా ఉన్న వారికి కొద్ది రోజులుగా తాగునీరు సరఫరా కాక పోవడంతో పది కుటుంబాల వారు అధికారులు ఫిర్యాదు చేశారు. దీంతో ఆమె క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ఆ కుటుంబాలవారితో మాట్లాడి పైపులైన్ మరమ్మతులు చేయించి, త్వరలో నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని చెప్పారు. ఆమె వెంట ఈఓపీఆర్‌డీ మాణిక్యం, కార్యదర్శి నాగూరయ్య ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

పెళ్లకూరు: వైఎస్సార్ శాశ్వత భూహక్కు-భూరక్ష పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డీపీఓ రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పెన్నేపల్లె, తాళ్వాయిపాడు గ్రామాల్లో ఆయన పర్యటించి సమిత్వపై(జీటీ అండ్ జీవీ)పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇప్పటికే అన్నీ ప్రాంతాల్లో సర్వే పూర్తి చేసి వివరాలను నమోదు చేసినట్లు చెప్పారు. ఇంటి యజమాని పేరుతో ఆస్తిహక్కు పత్రం సిద్ధం చేసి పంపిణీ చేసేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఆస్తిహక్కు పత్రంతో ప్రజలకు పలు ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. డీఎల్‌పీఓ వెంకటరమణ, ఈఓపీఆర్‌డీ ఎస్ విజయమ్మ, డివిజినల్ సమిత్వ కోఆర్డినేటర్ మనోజ్‌కృష్ణ, సర్పంచ్ కుమారి కల్పన, శ్రీహరి, జనార్దన్ పాల్గొన్నారు.

దోమల నివారణకు మందు పిచికారి



కాలువల్లో మందు పిచికారి చేస్తున్న సిబ్బంది

నాయుడుపేటటౌన్: మున్సిపాలిటీలో దోమల నివారణకు మందులను పిచికారీ చేయిస్తున్నట్లు కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఇప్పటికే 25 వార్డుల్లోని మురుగు కాలువల్లో ప్రత్యేక సిబ్బందితో దోమల నివారణకు మందు పిచికారి చేయించామన్నారు.

కండలేరులో 11.551 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో గురువారం నాటికి 11.551 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 40 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్ కు 5, లోలెవల్ స్లూయిస్‌కు 10 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

జననీ..శుభకారిణి

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం పలు ఆలయాల్లో శక్తిస్వరూపిణిని వివిధ అలంకరణల్లో తీర్చిదిద్దారు. కుంకుమ పూజలు, చండీయాగాలు, హోమాలు నిర్వహించారు. భక్తులు జననీ శుభకారిణీ.. మమ్ము కరుణించు మాయమ్మ అని వేడుకున్నారు.

అష్టకాళి అలంకారంలో చెంగాళమ్మ

సూళ్లూరుపేట రూరల్: చెంగాళమ్మ ఆలయంలో అమ్మవారు గురువారం అష్టకాళి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయం నుంచి చండీయాగం, ప్రత్యేక పూజలు చేశారు. గాండ్ల, కచ్చేరి, బాపూజీ, పార్కు వీధుల వాసులు అమ్మవారికి సారె సమర్పించారు. అలాగే కన్యకాపమేశ్వరి ఆలయంలో అమ్మవారు గాయత్రీ అలంకారంలో భక్తులను కటాక్షించారు.

గజలక్ష్మిగా ఆదిలక్ష్మీదేవి

రాపూరు: పెంచలకోనలోని ఆదిలక్ష్మీదేవి గజలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారి ఉత్సవమూర్తికి 9 కలశాలల్లో పాలు, తెనే, పెరుగు, నెయ్యి, చందనం, పసుపు, కుంకుమ, నారికేళ జలం, తులసీ జలం నింపి, పూజలు చేశారు. అనంతరం స్నపన తిరుమంజనం నిర్వహించారు. రాత్రి అమ్మవారిని గజలక్ష్మిగా అలంకరించి తిరుచ్చిలో కొలువుతీర్చి క్షేత్రోత్సవం నిర్వహించారు. కన్యకాపరమేశ్వరి అమ్మవారిని గాయత్రీదేవిగా వేపినాపి సమీపంలోని అంకమ్మకు లలిత త్రిపుర సుందరీదేవిగా అలంకరించారు.





సూళ్లూరుపేట రూరల్: అష్టకాళి అలంకారంలో చెంగాళమ్మ, సారె ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

మహా చండీదేవి అలంకరణలో ఎల్లమ్మ

చిట్టమూరు: మండలంలోని ఆరూరులో ఉన్న ఎల్లమ్మ మహాచండీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మ వారికి విశేష ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. రాత్రి అమ్మవారికి కుంకుమార్చన చేశారు

అన్నపూర్ణాదేవిగా పార్వతి

దక్కిలి: మండలంలోని దేవునివెల్లంపల్లెలో ఉన్న స్తంభాలగిరీశ్వరయ్యస్వామి ఆలయంలో పార్వతీదేవి అన్నపూర్ణదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు అసౌకర్యం లేకుండా ఈఓ శ్రీధర్‌నాయుడు ఏర్పాట్లు చేశారు. బెంగళూరుకు చెందిన రఘుపతిరెడ్డి, సిద్ధమ్మ దంపతులు, దేవునివెల్లంపల్లెకు చెందిన కోటేశ్వరరావు, పార్వతీ దంపతులు, వేముల శివరాజా, వితలకుమారి దపంతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

లలితాదేవిగా బాలాత్రిపురసుందరి

సైదాపురం: మండల కేంద్రంలో ఉన్న బాలాత్రిపుర సుందరీదేవి ఆలయంలో అమ్మవారు లలితాదేవిగా దర్శనిమిచ్చారు. ఈ కార్యక్రమానికి తాళ్లూరు సిద్ధయ్య, శ్రీరామశెట్టి వెంకటప్రసాద్ ఉభయకర్తలుగా వ్యవహరించారు.

మహాలక్ష్మీదేవిగా ముత్యాలమ్మ

చిల్లకూరు: మండలంలోని తూర్పుకనుపూరులో ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారికి మహాలక్ష్మీదేవి అలంకరణ చేశారు. సాయంత్రం అమ్మవారిని మాడ వీధుల్లో ఊరేగించారు. నాయుడుపేటకు చెందిన పోలిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

మహాచండీదేవి అలంకరణలో ఆదిలక్ష్మి

కలవకొండలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదిలక్ష్మి అమ్మవారు మహాచండీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. పల్లకీ సేవను నిర్వహించారు.

అన్నపూర్ణాదేవిగా పోలేరమ్మ

నాయుడుపేటటౌన్: గ్రామదేవత పోలేరమ్మకు అన్నపూర్ణదేవి అలంకారం చేశారు. ముకాంబికా దేవి ఆలయంలో అమ్మవారికి గాయత్రీదేవిగా దర్శనమిచ్చారు. శ్రీవల్లి దేవసేన సమేత షణ్ముగ సుబ్రమణ్యంస్వామి, దుర్గామల్లేశ్వరి దేవి తదితర ఆలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు చేశారు.

మహాలక్ష్మి అలంకారం అమ్మవార్లు

వెంకటగిరిరూరల్: పట్టణంలోని పలు ఆలయాల్లో అమ్మవార్లు మహాలక్ష్మి అలంకారంలో కొలువుదీరారు. కర్ణమ్మవీధిలోని కాత్యాయనిదేవి, పద్మావతిదేవి, వెలమపాళెంలోని మందనాంచారమ్మ, కన్యకాపరమేశ్వరి గురువారం మహాలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. కరెన్సీనోట్లతో అమ్మవార్లను విశేషంగా అలంకరించారు.

లలితాదేవి అలంకారంలో రాజరాజేశ్వరి

గూడూరురూరల్: పట్టణంలోని రాజరాజేశ్వరి అమ్మవారు లలితాదేవిగా, విజయదుర్గ అమ్మవారు, నారాయణమ్మ పేరంటాళ్లు, గంగమ్మ లలితా త్రిపుర సుందరి అలంకారంలో దర్శనమిచ్చారు.



రాపూరు: గజలక్ష్మి అలంకరణలో ఆదిలక్ష్మీదేవి



చిల్లకూరు: కాసుల అలంకరణలో ముత్యాలమ్మ



నాయుడుపేటటౌన్: అన్నపూర్ణాదేవి అలంకారంలో పోలేరమ్మ







చిట్టమూరు: మహాచండీదేవి అలంకరణలో ఎల్లమ్మ, దక్కిలిలోఅన్నపూర్ణాదేవి అలంకారం, వెంకటగిరిరూరల్: కరెన్సీఅలంకారం, నాయుడుపేటటౌన్: గాయత్రీదేవి అలంకరణలో ముకాంబికాదేవి







గూడూరురూరల్: లలిత త్రిపుర సుందరిగా రాజరాజేశ్వరి, నారాయణమ్మ పేరంటాళ్లు, విజయ దుర్గ, సూళ్లూరుపేట రూరల్: గాయత్రిగా కన్యకాపరమేశ్వరి, చిల్లకూరు: మహాచండీదేవి అలంకారం